

# ముళ్లు

విహారి
9848025600

ఉద్యోగంలో ప్రమోషనంటే జీవితంలో ప్రేమలాంటిది. అది ఊరిస్తుంది, ఉత్సాహపరుస్తుంది, గుబులు రేపుతుంది, గుసగుసల్తో మనసుని తొలుస్తుంది.

ప్రమోషనంటే కొందరికి స్పెషల్ డిష్. సుఖాన్నీ సంతోషాన్నీ అందించే చక్కటి ఆరగింపు. హాయిగా, తృప్తిగా పొట్ట నింపి తేన్పు తెప్పిస్తుంది.

ప్రమోషన్ అంటే కొందరికి అందని మ్రాని పండు. నిరుత్సాహాన్ని మిగులుస్తుంది. ఆశాభంగాన్ని అలవాటు చేస్తూ పోతుంది. ప్రమోషన్ కొందరిని, జుట్టు పీక్కునేటట్లు చేస్తుంది. గడ్డం, బుడ్డీ, శాలువా టైపులోకి మారుస్తుంది.

అదుగో అదే వార్త! హెడ్ ఆఫీస్ నుంచీ వైర్ల మీదా, వైర్‌లెస్ మీదా పరిగెత్తుకొచ్చింది. ప్రమోషన్ లిస్ట్ ఇవాళ రావచ్చు! ఇంకే ముందీ- ఆఫీసులన్నీ, సునామీ తాకిడికి గురైన సముద్రంలా అయిపోయిన్నై. ఉద్యోగులంతా ఉచితవైద్యశాల వరండాల్లో పడేసిన రోగుల్లా అయిపోయారు. అందరి మొహాల్లోనూ ఆందోళనే. కొందరి మొహాల్లో మాత్రం మేకపోతు గాంభీర్యం.

పురిటి నొప్పులు సాగుతున్నై. గతంలో అబార్షన్‌కీ, మిస్క్యారేజీకి అలవాటుపడిన క్షతగాత్రుల పరిస్థితి మరీ దయనీయంగా ఉంది. కాలు గాలిన పిల్లులైపోయి, క్యాంటీన్ దూరాన్ని పదే పదే కొలుస్తున్నారు!

మధ్యాహ్నం మూడవుతుండగా ఆ అద్భుతదీపం వెలిగింది. వచ్చింది ప్రమోషన్ లిస్ట్! హాళ్లల్లో వడీ, వరండాల్లో సవ్వడీ హెచ్చినై. సందడీ, రొదా!

వచ్చినవాళ్లందరికీ పోస్టింగ్ నార్త్‌లో వేశారు. గుండెల్లో రైళ్లు ఆగిపోయి, నెత్తిన రాళ్లు దొర్లినై. రానివాళ్ల ఏడుపు రానివాళ్లతో ఉండనే ఉంది. వాళ్లందరికీబాసుల విలన్లూ, ప్రమోషన్ వచ్చిన చెంచాలూనాలుకల మీద నాట్యాలు సలుపసాగారు.

లిస్ట్‌లో నా పేరుంది. మా గుర్నాథం మూడోసారి మళ్లీ మిస్సయ్యాడు. నన్ను ముంబై వేశారు. గుర్నాథం నా దగ్గరకొచ్చాడు. "రాకపోతే పోయిందిలే. ఈ వరదల్లో నాకూ ఇచ్చి, ఏ గౌహాతో కొట్టి ఉంటే చచ్చేవాణ్ని. మా అబ్బాయి రెండో యేడు బీటెక్, అమ్మాయి బియస్సీ మొదటి సంవత్సరం" అన్నాడు. నా పిల్లలు రాజూ, మాధవీ కూడా అవే క్లాసుల్లో ఉన్నారు.

మనస్సు కలుక్కుమంది. నా పరిస్థితే చెప్పాడనిపించింది. అతనన్నాడని కాదు గానీ-వాస్తవం వాస్తవమే. చెళ్లున వెన్ను చరిచినట్లయింది. రెండు సంసారాల భారం తప్పదు. ఇంటికి ఫోన్ చేశాను. వార్త అందించి పెట్టేశాను.

ప్రమోషన్ వచ్చినవాళ్లకి-అభినందన పరంపరలూ, రానివాళ్లకి సారీలూ, బెటర్ లక్ నెక్స్ట్ టైమ్‌లూ జరిగిపోతున్నై. నవ్వే పెదవులూ, ఏడ్చే కళ్లూ. ప్రమోషనిస్టులు ముఖాల్ని నవ్వులు పులుముకుని తిరుగుతున్నారు. క్షతగాత్రులకేమో సీట్లో పల్లేరు కాయలు చల్లినట్లనిపిస్తోంది. హాలూ, మనసూ ఇరుకైపోతున్నై. సెలవు పెట్టి వెళ్లిపోయారు కొంతమంది. విజయులంతా కలిసి, కూడబలుక్కుని ఇంటెరిమ్ రిలీఫ్ కింద స్వీట్లు సిద్ధం చేసుకుని, సీటు సీటుకీ పంచి, కాఫీటీలు పోయిస్తున్నారు. అక్కడక్కడా అదనంగా కేక్‌లూ, జోక్‌లూ కోసేస్తున్నారు, కొందరు!

ఈ లోగా బాస్ పిలుపు. ప్రమోషన్ వచ్చినవాళ్లని ఒక్కొక్కళ్లనే కేబిన్‌లోకి పిలుస్తున్నాడు. నేను వెళ్లాను. ఆయన చేతిలో ఫ్యాక్స్ లిస్ట్ ఉంది. అభినందనలు చెప్పి చెయ్యిచ్చాడు. కూర్చోమన్నాడు. కూర్చున్నాను.

"తంతే గారెల బుట్టలో పడ్డాట్ట నీలాంటివాడు! చూశావుగా, పెళ్లాం కేన్సర్ పేషంటైనా ప్రసాద్‌ని కలకత్తా వేశారు" అని, నన్ను గుక్క తిప్పుకోనీయకుడా, తాను గుక్క తిప్పుకుని చెప్పుకుపోయాడు. "ముంబైలో క్వార్టర్స్ దొరుకుతై. భయమేం అక్కర్లేదు. ఏ జమ్మూనో కాకుండా ముంబైలో పడ్డావ్. లక్కీ! ఆల్ ది బెస్ట్! త్వరగా వెళ్లి చేరిపో."

ఏది బెస్టో, ఏది నష్టో. మనస్సంతా గడ్డి కోసిన చేనులా ఉంది. ఇందాక మా ఆవిడ చేసిన ఫోనే గుర్తుకొస్తోంది. ఆమె అన్నది, "ఈ రెండు కాపరాలూ గొడవా వద్దు లెండి మీరక్కడా, మేమిక్కడా ఇదేం కుదరదు. ప్రమోషనొచ్చిందన్న ఆనందమేం లేదు."

థాంక్స్ చెప్పి బయటికొచ్చాను.

ముంబైతో మాట్లాడితే-"క్వార్టర్స్ విరార్‌లో ఉన్నై. వెంటనే లెటర్ పంపండి. లేకపోతే అవీ అయిపోతై" అని సలహా ఇచ్చారు.

విరార్ అంటే మా ఆఫీసుకి అరవై కిలో మీటర్లుట. ఫాస్ట్ ట్రెయిన్‌లో అయినా రెండు గంటలు ప్రయాణమట. ముంబైతో అనుభవమున్న ప్రసాద్, నే పడబోయే కుక్కచావుని వన్నెచిన్నెలుగా దృశ్యీకరించాడు. "అదనంగా వచ్చే నాలుగొందలకీ, చచ్చే చావుకీ సంబంధం లేదు. రెఫ్యూజ్ చెయ్యి" అని సలహాయిచ్చాడు. తాను ఆ కాగితాన్ని ఇచ్చేశాడట కూడా!

ఇంట్లో నా భార్యాపిల్లల్దీ కూడా అదే సలహా. మర్నాడు ఆఫీసికి వెళ్లి బాస్‌ని కలిసి, నా ఘోషయాత్రని నసతో మొదలుపెట్టాను. ఆయన వినటం తాపీగా విని, చూడటం కరకుగా చూశాడు. కళ్లెర్ర చేశాడు. మాటల కొరడా ఝళిపించేడు. "నువ్ నీ బాచ్‌లో యంగెస్ట్. గుర్తుంచుకో. ప్రమోషన్ మీద వెళ్లనంటే, ఇప్పుడున్న పొజిషన్ లోనే ముంబైకి బదిలీ చేస్తుంది, హెచ్.వో. ఆలోచించుకో. రెంటికీ చెడినవాడివైపోతావ్. మన ఎండీకి అసలే పట్టుదల ఎక్కువ."

సాచి లెంపకాయ కొట్టినట్లయింది. అంకెలు లెక్కపెట్టుకోవాలనుకున్నాను కానీ, ఇంగ్లీష్‌లోనా, తెలుగులోనా అనే ప్రశ్న ఎదురైంది! లోలోపల కుంచించుకుపోతూ, కాళ్లీడ్చుకుంటూ బయటపడ్డాను. మౌనమే నీ భాష ఓ మూగమనసా అనుకుంటూ, క్వార్టర్స్‌కి అప్లికేషన్ ఫ్యాక్స్ చేశాను.

నన్ను మా ఆవిడ వోదారుస్తుంటే, నేనావిడకి ధైర్యం చెప్పాను. పిల్లలిద్దరూ నిజానికి జీవితాన్ని తామే ఎక్కువ చదివామన్నట్లు నిబ్బరంగా ఉన్నారు.

ఆ వారాంతంలో రిలీవ్ అయ్యాను. వీడ్కోలు పార్టీ ఘనంగానే జరిగింది. పైపైన ప్రమోషన్ హర్షంలో తడుస్తూ, లోలోపల ఈతి బాధల భయాల్లో మునకలేస్తూ-ముంబై చేరుకున్నాను.

తాత్కాలికంగా అతథిగృహంలో మకాం. హోటల్లో భోజనం. సరిగా లేని కూడూ, కసికసిగా బతుకూ!

కొత్త బాసూ, కొత్త ఉద్యోగులూ, కొత్త వాతావరణం, కొత్త వర్క్, మా సెక్షన్‌లో పదిమంది ఉద్యోగులు. వాళ్లకి అధికారిని నేను.

మొదటిరోజునే చిత్రమైన అనుభవం ఎదురైంది. ఉద్యోగులకి గుడ్ మార్నింగ్ చెప్తే, అంతా విస్తుపోయిచూశారు. ఏ ఒక్కరూ విష్ చెయ్యలేదు. పైగా ముఖాలు ముటముటలాడించుకుని పక్కకి తిప్పుకున్నారు. అర్థం కాలేదు. ఓ గంట తర్వాత నా పీఏ చెప్పింది. "ఇక్కడ గుడ్ మార్నింగుల్లాంటి అలవాట్లు లేవు. అదంతా కాకా పట్టటంగా, మస్కాగా, చెంచాగిరీగా భావిస్తారు" అని.

విస్తుపోవడం నా వంతైంది. కిందవాళ్లకి విష్ చేస్తే కాకా పట్టట మేమిటో? వీళ్లందరి మనసులూ-మూతలు పెట్టేసిన జాడీలన్న మాట! ఎలా నెగ్గుకురావాలో అనే బెరుకూ మొదలైంది.

రోజూ క్వార్టర్స్ గురించి విచారణ, వాళ్లేమో ఇదుగో అదుగో అంటూ కాలయాపన. రాత్రులు రోజూ ఇంటికి ఫోన్. మా వాళ్ల పరామర్శలు. "మీ ఆరోగ్యం జాగ్రత్త" అని మా ఆవిడ ముక్కు చీదుకోవడం, "నువ్వూ, పిల్లలూ జాగ్రత్త" అని నేను పాఠాలు చెప్పటం.

గెస్ట్ హౌస్‌లో ఉండనిచ్చే కాలం ముగింపుకొచ్చింది. క్వార్టర్స్ సంగతి తేలకపోతే, సీతాపతీ నీకు చర్చి గేట్ స్టేషనే గతి అయ్యే స్థితిని వర్ణించి, నవ్వుకోసాగేరు మిత్రులు. చివరికి ఒక రోజు సెలవు పడేసి, ఆ డిపార్ట్‌మెంట్‌కి పోయి ధర్నా మొదలెట్టాను. నా అప్లికేషన్‌కి రెక్కలు మొలిపించీ, దాన్ని కదల్చాల్సినవాడి చేతులకి కలాన్ని కట్టీ, నానా కంగాళీ చేస్తే-ఎట్టకేలకు రాత్రి ఏడు గంటలకి క్వార్టర్స్ కీ చేతికొచ్చింది.

చాపా, బక్కెట్టూ, మగ్గూ, జగ్గూ, స్టౌ, గిన్నే, వగైరా కొనుక్కుని, చిమ్ముకునీ, ఎత్తిపోసుకునీ కుదురుకోవడం, అంతో ఇంతో చెయ్యి కాల్చుకోవడం మొదలైంది. ఉదయం ఏడింటికల్లా బయల్దేరి రెండు కిలో మీటర్లు నడక, విరార్ స్టేషన్నుంచీ రెండు గంటలు ట్రెయినూ, చర్చ్ గేట్‌నుంచి మళ్లీ రెండు కిలోమీటర్లు నడక. ఆఫీస్‌కి. సాయంత్రం రిపీట్ ప్రదర్శన! ఇదీ దినచర్య!

ఈ లోగా బాస్ పిలుపు. ప్రమోషన్ వచ్చినవాళ్లని ఒక్కొక్కళ్లనే కేబిన్‌లోకి పిలుస్తున్నాడు. నేను వెళ్లాను. ఆయన చేతిలో ఫ్యాక్స్ లిస్ట్ ఉంది. అభినందనలు చెప్పి చెయ్యిచ్చాడు. కూర్చోమన్నాడు. కూర్చున్నాను.

"తంతే గారెల బుట్టలో పడ్డాట్ట నీలాంటివాడు! చూశావుగా, పెళ్లాం కేన్సర్ పేషంటైనా ప్రసాద్‌ని కలకత్తా వేశారు" అని, నన్ను గుక్క తిప్పుకోనీయకుడా, తాను గుక్క తిప్పుకుని చెప్పుకుపోయాడు. "ముంబైలో క్వార్టర్స్ దొరుకుతై. భయమేం అక్కర్లేదు. ఏ జమ్మూనో కాకుండా ముంబైలో పడ్డావ్. లక్కీ! ఆల్ ది బెస్ట్! త్వరగా వెళ్లి చేరిపో."

ఒకరోజు-వో దుర్ముహూర్తంలో బాస్ ఓ పూటల్లా క్లాస్ తీసుకున్నాడు. మా సెక్షన్ అంతా ఎంత అధ్వాన్నంగా ఉందో, ఆడిట్‌లో వచ్చిన అవకతవకలూ, ఉద్యోగుల్లో క్రమశిక్షణారాహిత్యంఅన్నీ కూడి, హెచ్చించీ, ఓ పట్టిక చేతికిచ్చాడు. "ఇక నుంచీ దీన్నో దారికి తీసుకొచ్చే బాధ్యత మీది. ఏ ప్రాబ్లమూ నా ముందుకు తేవద్దు. యూ హేవ్ టూ సమ్ హౌ మేనేజ్" అని, "ఇక వెళ్లండి" అన్నాడు. వచ్చేస్తుంటే, "యూ ఆర్ రెస్పాన్సిబుల్ ఫర్ రిజల్ట్స్" అనీ హెచ్చరించాడు. చేదు గుళికలు మింగుకుంటూ బయటపడ్డాను.

స్టాఫ్ మీటింగ్ పెట్టి చెప్తే"ఇది మామూలే సార్, డోన్ట్ వర్రీ"అని చెప్పక చెప్పారు. కొంత మంది ముదురు సరుకు. ఓ వారం రోజుల్లో పరిస్థితులు ఇంకొంచెం వివరంగా అర్థమయిన్నై. చేసేవాళ్లు చేస్తున్నారు. చేయనివాళ్లుఆయారాం గయారాంబాపతు. చాలా పవర్‌ఫుల్. అడిగితే "తప్పకుండా సార్ చేసేద్దాం" అంటారు. పని కదలదు. ఆక్టోపస్‌లా ఆఫీస్ పనికి చలనం ఉంది కానీ, గమనం లేదు. రోజూ అర్జంట్ విషయాల సుత్తే నెత్తి బద్దలు కొట్టూవుంది. కిందవాళ్లు వినరు, పైవాళ్లు ఊరుకోరు. బాస్ "వెరీ బాడ్" అని రూళ్ల కర్రని ఎత్తుతాడు. రేపు వస్తూవుంటుంది. పోతూవుంటుంది. కాగితాలు కథ మామూలే! రాత్రులు నిద్రపట్టదు. ఆందోళన. పగలు ఉరుకులూ పరుగులూ. శారీరకంగా, మానసికంగా ఒత్తిడి. ఒంటికి సరిపడని తిండి వలన నీరసం, నిస్సత్తువ, నిద్ర మత్తు! ఏదో కోల్పోతున్న భావన, దేన్నీ సరిచేయలేని అశక్తత!

ఆర్నెల్లు భారంగా గడిచినై. ఈ ఆర్నెలల్లోనూ నేను మూడు సార్లు హైదరాబాద్ వెళ్లి రావాల్సివచ్చింది. మొదటిసారి నేనే వారం రోజులు పడకేశాను. రెండోసారి నా శ్రీమతికి టైఫాయిడ్. మూడో సారి దసరా పండగకి. తిరిగి ముంబై వెళ్తున్న ప్రతిసారీ-అనిష్టంగా,

అతన్ని అంతా రాకెట్ మనిషి అని పిలుస్తారు. ఇప్పుడు జెట్ టెక్నిక్ ద్వారా రెక్కలు కట్టుకుని ఇంగ్లీష్ ఛానల్ దాటాలని చూస్తున్నాడు. 48 ఏళ్ల ఇవ్సరాసీ 10 నిమిషాలపాటు 33కి.మీ. ఎగిరాడు. 1909లో తొలిసారి లూయీ బ్లెరియట్ ఎగిరాడు కానీ ఇంజన్ పాడవటంతో ఆకలపూర్తి కాలేదు. ఇవ్సరాసీ స్విస్ ఎర్ ఫోర్స్ పైలట్. తన పక్కలోని ఇంటిని గారాజ్‌గా మార్చి పరిశోధనలు చేయసాగాడు. మూడు ఏళ్ల క్రితం 1600 అడుగుల ఎత్తు నించి అదృష్టవశాత్తు ప్రాణాల్తో బ్రతికి బట్టకట్టాడు.

ఇండోనేషియాలోని బోర్నియో ద్వీపంతో కప్పబల్లి, పాములాంటి ప్రాణాలు గాల్లోకి ఎగరగలవు. అక్కడ పాము ఎగిరేప్పుడు ఆంగ్ల అక్షరం 'జె' ఆకారంలో భూమిపై దిగేప్పుడు ఆంగ్ల అక్షరం 'ఎస్' ఆకారంలో ఉంటుందిట.

చైనా పాప్ సింగర్ డింగ్‌డింగ్ తన పాటల్ని తానే రాసుకుంటుంది. ఆమె ఆల్బం 'ఎలైవ్' 20ల ప్రతులు అమ్ముడు పోయాయి. ఈ ఏడాది ఆమె మన ఢిల్లీకి వచ్చి బౌద్ధ ధర్మానికి సంబంధించిన విషయాలు తెలుసుకోటం కోసం యాత్ర చేయాలనుకుంటోంది. అమ్మమ్మ ధర్మమా అని టిబెట్ సంస్కారం అబ్బిందామెకి. సంస్కృత భాషపై కూడా మక్కువ చూపుతోంది. మోకాళ్లదాకా వేలాడే జుట్టుతో ఉండే డింగ్ డింగ్ మెడోనో తనకి ఆదర్శం ఉంటుంది.

హర్యానా పోలీసు డిపార్ట మెంట్‌కి చెందిన సపల్ పాల్ కోట్ల రూపాయలు వెచ్చిండి గుడ్ గాల్‌లో బిడ్డింగ్ కట్టాడు. కానీ బిల్డింగ్ చుట్టూతా నీరు నిండటంతో ముగ్గురు ఇంజనీర్లు దీని క్రింద 275 స్క్రూజాక్స్ అమర్చి 11.3 అడుగుల ఎత్తుకి పైకి లేపారు. అది పాడవకుండా సురక్షితంగా ఉంది. కానీ ఇలా పైకి లేపటం కోసం సగం ఖర్చు అయింది (నిర్మాణంలో సగం!)

# ఆల్బం 'ఎలైవ్'





మనదేశంలో ఇలా ఇంటితో సహా పైకి లేపిన ఏకైక తొలి బిడ్డింగ్ ఇదే సుమా!

పోలెండ్‌లో ఒక వంకర టింకర భవనాన్ని 2004లో షాపింగ్ సెంటర్‌గా చేద్దామని కట్టారు. ఇది ఎంత ప్రసిద్ధిగాంచిందంటే దీని ముందు బ్రహ్మాండ మైన బిల్డింగ్స్ అన్నీ బలాదూర్ అయ్యాయి. దీని ఫోటోలు తీసికుని అంతా పదిలపరుచుకుంటున్నారు. మరి వంకరటింకర్లుగా భవనం కట్టడం కూడా ఒక ఆర్టేసుమా! అలాగే 1812లో రెక్టార్ స్కేలు పై 8గా గుర్తించిన భూకంపానికి గుర్తుగా రిప్లే అనే బిడ్డింగుని కట్టారు. ఇది కూడా పర్యాటకుల్ని విపరీతంగా ఆకర్షిస్తోంది.

– శాంతిశ్రీ

---



బద్ధకంగా బడికి పోతున్న విద్యార్థిలాగానే వెళ్లటం జరిగింది. కాలం గడుస్తున్న కొద్దీ అప్పటివరకూ వెనకేసుకున్న నాలుగు రూకలూ కరిగిపోయినై. ప్రమోషన్-ఆ విధంగా నా ఆర్థికపరిస్థితి మీదా తన ప్రభావాన్ని చూపింది.

ఆడిట్ వచ్చేసింది. నేనూ, నాతో పాటు మరో నలుగురు మిత్రులం, రాత్రింబగళ్లు ఒళ్లు హూనం చేసుకుని డిపార్ట్‌మెంట్‌ని సిద్ధం చేశాం. ఈ నలుగురు మిత్రుల్లో జగన్నాథం ఒకడు. అతను రాయచూర్ నుంచీ ఇటీవలే వచ్చాడు. తెలుగు వచ్చు. ఏదో పిచ్చాపాటీ మాట్లాడుకుంటుంటే, మా డిపార్ట్‌మెంట్‌లోని మిగిలినవాళ్ల పట్ల నిరసనగా అన్నాడు, జగన్నాథం; "మరీ చిక్కడూ దొరకడూలా అయిపోయారండీ. దొంగలు. కంపెనీ డబ్బు ఎలా ఒంటపడుతుందో ఏమో?" అని.

నేను అంతగా పట్టించుకోలేదు. అయితే ఈ మాట పెదవులు దాటి, భాషాంతరీకరణం జరుపుకుని, అగడ్తలూ, కోటగోడలూ లంఘించి, చేరవలసినవారికి చేరింది. ఇంకేముందీ-వాదప్రతివాదాలూ డౌన్ డౌన్‌లూ... పెన్ డౌన్ స్ట్రయిక్‌లూ... జెండాలూ... చిలికి చిలికి గాలివాన అయింది. చర్చలు ఫలించలేదు. నన్నూ, జగన్నాథాన్నీ చర్చకీడ్చారు. ఒక యూనియన్ జగన్నాథాన్ని సపోర్ట్ చేసేసరికి, ఆ ఒత్తిడికి అతన్నీ పక్కకి పెట్టేరు. చివరికి నా చేత బహిరంగక్షమాపణ చెప్పించి, కేసుని క్లోజ్ చేయించారు-బాసులు!

తల కొట్టేసినట్లయింది.

"మీకు కొంచెం కూడా టాక్ట్ లేదండీ" అన్నారు.

ఆ విషయానికే మరి కొన్ని అక్షరాలు తొడిగి నాకు శ్రీముఖం అందించాడు మా బాస్! గుండెలు భగభగ మండినై. నాలుగు కళ్లూ నవ్వుకుంటుంటే, నన్ను చూసి నొసలు వెక్కిరిస్తూ లిఫ్ట్ ఎక్కుతూ ఉండేవి. చూసీ చూడనట్లు నేను మెట్ల దారి పట్టేవాణ్ని-వాటిని తప్పించుకోవటానికి. ఆత్మన్యూనతాభావం!

అవును. ప్రమోషనంటే కొందరికి పథ్యపుకూడు లాంటిది. తినక తప్పదు. తినలేరు. ప్రమోషనంటే చేదు పండు కూడా. కొరికిన తర్వాత మింగాలేరు, కక్కాలేరు. క్షణానికి వందసార్లు ఉమ్మేసుకుంటూ, తమను తాము తిట్టుకుంటూనే ఉంటారు. నా పరిస్థితీ అదే అయింది.

అందుకే, రామన్న తమ్ముడు భరతన్నంతటివాడే-మహాప్రభో నాకీ ప్రమోషన్ వద్దని పంతం పట్టి మరీ నందిగ్రామంలో చతికిలబడిపోయాడు.

ఆ మాటకొస్తే బుద్ధుడి వ్యవహారమూ ఈ పరిస్థితికి భిన్నమైందేమీ కాదు గదా!

అమ్మో-ప్రమోషనా? అని ఆలోచింపజేసేదే!!! నేనిప్పుడు రివర్షన్ పెట్టుకుని హైదరాబాద్‌లో సెటిలైపోయాను!